సాక్షి
శ్రీకాకుళం
సోమవారం । 27 । జనవరి । 2025



ప్రతిభకు ప్రశంసలు

ఉత్తమ ఉద్యోగులు అవార్డులు అందుకున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా అవార్డులిచ్చారు. - 8లో



ఆర్‌సీఎం లయోలా స్కూల్ విద్యార్థుల నృత్యప్రదర్శన

న్యూస్‌రీల్

వివరణ కోరిన కలెక్టర్

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో తొలగించిన 34 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్‌సెల్‌లో ఈ నెల 6న ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వర్సిటీ అధికారులను కలెక్టర్ వివరణ కోరినట్లు సమాచారం. ఎందుకు తొలగించారు, ఎలాంటి నిబంధనలు పాటించారు, గతంలో ఎలా నియమించారు వంటి అంశాలపై వివరణ ఇవ్వాలని సూచించినట్లు సమాచారం.

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం



జడ్యాడ జయరాం కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కృష్ణదాస్

నందిగాం: వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. ఇటీవల అక్రమ కేసులో అరెస్టయ్యి విడుదలైన నందిగాంకు చెందిన పార్టీ నాయకుడు జడ్యాడ జయరాంను వైఎస్సార్‌సీపీ టెక్కలి ఇన్‌చార్జి పేరాడ తిలక్‌తో కలిసి ఆయన పరామర్శించారు. కేసు నమోదు చేసిన విధానం, పోలీసులు వ్యవహరించిన తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పలువురు చిన్న ఉద్యోగులను తొలగించిన విధానం, అక్రమంగా పెడుతున్న కేసులను తిలక్ కృష్ణదాస్‌కు వివరించారు. కూటమి ప్రభుత్వ అసలు రూపాన్ని జనం తెలుసుకుంటున్నారని కృష్ణదాస్ అన్నారు. త్వరలో వీరికి బుద్ధి చెప్పే రోజులు వస్తాయన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి



మృతుడు త్రినాథరావు (ఫైల్)

రణస్థలం: మండలంలోని వెంకటరావుపేట గ్రామ సమీప తోటల్లో కడగళ్ల త్రినాథ రావు(42) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. జేఆర్ పురం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని దేరసాం గ్రామానికి చెందిన త్రినాథ రావు గ్రామాల్లోని వివాహ, ఇతర కార్యక్రమాలకు, హోటల్‌లో వంట చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం ఇంటి నుంచి బయల్దేరిన వ్యక్తి వెంకటరావుపేట గ్రామ కూడలి వద్ద ఉన్న ఒక షాపు వద్ద 9.05 గంటల సమయంలో బైక్ నిలిపి ఏదో వస్తువు తీసుకుని సమీప తోటల్లోకి వెళ్లినట్లు సీసీ కెమెరాలో కనిపించింది. అప్పటి నుంచి ఆ ద్విచక్రవాహనం అక్కడే ఉంది. శనివారం రాత్రి ఇంటికి రాకపోవడంతో భార్య శారద, కుటుంబ సభ్యులకు చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వడంతో ఆదివారం అంతా కలిసి వెతికారు. మధ్యాహ్నం 12గంటల సమయంలో రోడ్డు పక్కన షాపు వద్ద ద్విచక్ర వాహనం గుర్తించారు. సమీప తోటల్లో త్రినాథరావు విగతజీవిగా పడి ఉన్నాడు. పోలీసులు, క్లూస్ టీం సభ్యులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జేఆర్ పురం ఎస్‌ఐ ఎస్.చిరంజీవి అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు. మృతునికి భార్య శారద, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.



పట్టపగలే మువ్వన్నెల వెన్నెల కురిసింది. అపురూప గీతాలతో గణతంత్ర వైభవం ఘన మంత్రమై వినిపించింది. అద్భుత ప్రదర్శనలతో జాతి నాయకుల త్యాగం పవిత్ర యాగమై కనిపించింది. రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని పురుషుల డిగ్రీ కాలేజీలో ప్రదర్శనలు అమితంగా ఆకట్టుకున్నాయి. శకటాలు, స్టాళ్లు, సాంస్కృతిక ప్రదర్శనలన్నీ దేశభక్తిని ఇనుమడింపజేశాయి.

గణతంత్రమే..
ఘన మంత్రమై

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబ సభ్యులకు సత్కారం



న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థి విన్యాసం



పతాకావిష్కరణ చేసిన అనంతరం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి



స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబాలను సన్మానిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం పాతబస్టాండ్, శ్రీకాకుళం (పీఎన్ కాలనీ):

భారత గణతంత్ర దినోత్సవాన్ని శ్రీకాకుళంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముఖ్య అతిథిగా హాజరై పతాకావిష్కరణ చేశారు. ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులు వివరించారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సత్కరించారు. కోటబొమ్మాళి మండలం చిట్టివలస గ్రామానికి చెందిన కూరాకుల జయలక్ష్మి, తిలారు గ్రామానికి చెందిన మంత్రి అప్పల రామయ్య, కొత్తపేట గ్రామానికి చెందిన వైశ్యరాజు నర్సింగరాజు, పోలాకి మండలం అంపలాం గ్రామానికి చెందిన నల్లన కృష్ణవేణిలకు జ్ఞాపికలను అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గార కేజీబీవీకి మొదటి బహుమతి, న్యూసెంట్రల్ స్కూల్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్‌వీఎస్ జోష్ శివ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ బాలలకు ద్వితీయ స్థానం, శ్రీకాకుళంలోని ఐటీడీఏ పోస్ట్ మెట్రిక్ వసతి గృహం విద్యార్థులకు తృతీయ స్థానం లభించాయి. ఆర్‌సీఎం లయోలా విద్యార్థుల ప్రదర్శనలకు కన్సొలేషన్ బహుమతి లభించింది.

వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై స్టాళ్లు ఏర్పాటు చేశారు. శకటాల ప్రదర్శన అందరినీ అలరించింది. ప్రథమ బహుమతి ఏపీఈపీడీసీఎల్, ద్వితీయ బహుమతి స్త్రీ శిశు సంక్షేమ శాఖకు, తృతీయ బహుమతి మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి దక్కాయి. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర రావు, కేఆర్‌సీసీ ప్రత్యేక కలెక్టర్ పద్మావతి, డీఎస్పీ వివేకానంద, డివిజినల్ రెవెన్యూ అధికారి సాయి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.



గార కేజీబీవీ విద్యార్థుల నృత్య ప్రదర్శన



శకటాల్లో ప్రథమ బహుమతి పొందిన విద్యుత్ శాఖ వాహనం



అందరి సహకారంతో అభివృద్ధి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో అన్ని వర్గాల వారి సహకారంతో అభివృద్ధి సాధిస్తామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 2047 నాటికి శ్రీకాకుళం జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేలా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపొందించామని, అందరికీ ఆరోగ్యం, సంపద, సంతోషం లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ పనిచేస్తుందని తెలిపారు. ఉద్యోగ, ఉపాధి కల్పనతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచుతూ, మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసేలా మొత్తం పది సూత్రాలతో ఏర్పాటు చేసిన విజన్ అమలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖలో డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. అలాగే సాగు వివరాలు వెల్లడించారు. ఉద్యాన శాఖలో ఎఫ్‌పీఓ సంఘాలకు 75 శాతం రాయితీ ఇస్తున్నామన్నారు. వంశధార, నాగావళి నదుల అనుసంధానం మార్చి 2026 నాటికి, అలాగే హిరమండలం రిజర్వాయర్ ఎత్తిపోతల పథకం జూన్ 2025 నాటికి పూర్తి చేయాలన్నదే లక్ష్యంగా తీసుకున్నామన్నారు. జిల్లాలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు, రీ సర్వే గ్రామ సభల్లో భూమికి సంబంధించి 46,669 దరఖాస్తులు స్వీకరించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి నిర్వహిస్తున్న 'ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన' పథకంలో రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. ప్రధాన మంత్రి కుసుమ పథకంలో వ్యవసాయ బోర్లకు విద్యుత్ అందిస్తున్నామన్నారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమిని రాష్ట్ర ఉత్సవంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, వేడుకలు ఫిబ్రవరి 2 నుంచి మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు.

వ్యక్తి దారుణ హత్య

- కత్తితో దాడి చేసి చంపేసినట్లు ఆనవాళ్లు
- మృతుడు వైఎస్సార్ సీపీ నాయకుడు
- ఉలిక్కిపడిన బొబ్బిలిపేట

ఆమదాలవలస:

మండలంలోని బొబ్బిలిపేట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గురుగుబెల్లి చంద్రశేఖర్ అలియాస్ చంద్రయ్య (45) శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. ఆమదాలవలస సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. కొంత మంది వ్యక్తులు దారుణంగా కత్తితో దాడి చేసి చంపినట్లు ప్రాథమికంగా గుర్తించారు.

చంద్రయ్య హత్యతో బొబ్బిలిపేట ఉలిక్కిపడింది. గతంలో ఈ గ్రామంలో రాజకీయ హత్యలు సుమారు మూడు వరకు జరిగాయి. అయితే ఇప్పుడు రాజకీయంగా చంద్రయ్యకు ఎవరితోనూ గొడవలు లేవని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఆయన గ్రామంలో ట్రాక్టర్, నూర్పు యంత్రం, వ్యవసాయం, భూములు అమ్మకాలు, కొనడాలు వంటి వ్యాపార లావాదేవీలు నడిపించేవారు. గత ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుతో సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోయారు. ఆయన భార్య ఈశ్వరమ్మ, కుమార్తె తన్మయి ఉన్నారు. కుమార్తె శ్రీకాకుళంలో ఇంటర్ చదువుతుండగా, కుమారుడు విశాఖలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు.



హత్యకు గల కారణాలు ఆరా తీస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు చింతాడ రవికుమార్

చంద్రయ్య శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో కుమార్తెను కాలేజీ నుంచి తీసుకువచ్చేందుకు ఆమె కోసమే కొన్న కొత్త స్కూటీపై బయల్దేరారు. కానీ కాలేజీకి వెళ్లలేదు, తిరిగి ఇంటికి కూడా రాలేదు. రాత్రి 8 గంటల వరకు చూసిన కుమార్తె తన చిన్నాన్నకు ఫోన్ చేసి ఆయనతో ఇంటికి వచ్చేసింది. చంద్రయ్య రాత్రి పది గంటలైనా ఇంటికి రాకపోవడంతో భార్య ఈశ్వరమ్మ స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులంతా చుట్టుపక్కల వెతికారు. రోడ్డుపక్కన పొలాల్లో మృతదేహం కనిపించడంతో వెంటనే పోలీసులకు విషయం చెప్పారు. తండ్రి మరణవార్త విన్న కుమార్తె, కుమారుడు గుండెలవిసేలా రోదించారు. రోడ్డుపై హత్య చేసి మృతదేహాన్ని పొలాల్లో పడేశారని, బైక్‌ను కూడా అక్కడే పడేశారని, ఆదివారం క్లూస్‌టీమ్ వచ్చి దర్యాప్తు చేసిందని సీఐ తెలిపారు. మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. అయితే మృతుని భార్య ఈశ్వరమ్మను, కుమార్తెను ఫిర్యాదు రాయించేందుకు రాత్రి స్టేషన్‌లో ఉంచామని ఎస్‌ఐ బాలరాజు చెబుతున్నారు. చంద్రయ్య సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోయినా..



బొబ్బిలిపేటలో హత్యకు గురైన చంద్రయ్య (ఇన్‌సెట్లో) చంద్రయ్య (ఫైల్)

గ్రామంలో ఎవరితోనూ ఆయనకు గొడవలు లేవు. హత్యకు గల కారణాలు తెలియడం లేదని, ఆర్థిక లావాదేవీలు ఈ హత్యకు కారణమై ఉంటుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. హత్య వార్త తెలుసుకున్న ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ ఆదివారం బొబ్బిలిపేట చేరుకున్నారు. ఈ గ్రామంలో ఇదివరకు రాజకీయ హత్యలు జరిగాయని, తాము మంచి నాయకుడిని కోల్పోయామని అన్నారు. హత్యకు కారణమేదైనా కూటమి ప్రభుత్వం వచ్చాక నేరాలు చేసేందుకు ఎవరూ వెనుకాడడం లేదన్నారు.

గంజాయితో ముగ్గురు అరెస్టు

ఇచ్ఛాపురం: ఒడిశా నుంచి అక్రమంగా గంజాయిని తరలించేందుకు ప్రయత్నించిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సీఐ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. సీఐ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఒడిశా రాష్ట్రం నూతన్‌గఢ్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు సనా కరాడ్, మునా కరాడ్ 3 కేజీల 200 గ్రాముల గంజాయిని తీసుకువచ్చి ఎల్‌సీ గేట్ వద్ద మహా రాష్ట్రకు చెందిన పర్జానా హసన్ సయ్యద్ అనే మహిళకు ఇస్తుండగా రూరల్ పోలీసులకు పట్టుకున్నారని తెలిపారు. వీరి వద్ద నుంచి గంజాయి, మూడు సెల్ ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

వంశధార.. కన్నీటి ధార



కళింగపట్నం పీహెచ్‌సీలో దేవీప్రసాద్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

గార: నదిలో సరదాగా గడుపుదామని వెళ్లిన వారిని మృత్యువు మింగేసింది. క్షణాల్లో ముందే ఇద్దరి ఊపిరిని ఆపేసింది. పోలీసులు, మృతుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మేరకు.. మండలంలోని కళింగపట్నం పంచాయతీ చిన్నపల్లిపేట గ్రామానికి చెందిన పొట్నూరు కృష్ణ చైతన్య (29) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ప్రస్తుతం గ్రామంలోనే ఉంటున్నాడు. ఆదివారం కావడంతో అదే పంచాయతీ యాతపేట గ్రామానికి చెందిన తన స్నేహితుడు ముంత దేవీప్రసాద్ (20)తో కలిసి సమీపంలో సంత తోట రేవు వద్దకు స్నానానికి వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన మరో ఐదుగురు కూడా వీరికి జత కలిశారు. నదిలో అందరూ సరదాగా స్నానం చేస్తుండగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కృష్ణచైతన్య అలా లోపలకు వెళ్లిపోసాగాడు. దీన్ని గమనించిన స్నేహితుడు దేవీప్రసాద్ ఒడ్డుకు తీసుకువచ్చే ప్రయత్నం చేశాడు. ఆ ప్రాంతమంతా మెత్తటి ప్రాంతం కావడంతో కృష్ణచైతన్య కూరుకుపోతున్నా కాపాడలేక దేవీ ప్రసాద్ కూడా అదే ప్రాంతంలో చిక్కుకుపోయాడు. దూరంగా ఉన్న యువకులు కాపాడే ప్రయత్నం చేసి సమీపంలోని సంతతోటలోని పీహెచ్‌సీ వద్దకు చేర్చారు. కానీ అక్కడి వైద్య సిబ్బంది పరిశీలించేసరికి మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కృష్ణచైతన్య తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ ఆర్.జనార్ధన్ తెలిపారు. మృతదేహాలను శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించామన్నారు.

ఈ మూడు ఫొటోలు చూడండి. ఇందులోని తొలి ఫొటో స్థానిక మిల్లు జంక్షన్ బాబూ జగ్జీవన్ రావు విగ్రహం వద్ద తొలుత నిర్మించిన ఫౌంటెన్. తొలుత 12అడుగులతో నిర్మించారు. రాత్రికి రాత్రే దీన్ని నిర్మించారు. రెండో ఫొటో గమనిస్తే తొలుత నిర్మించిన కట్టడంలో కొంతమేర కూల్చేశారు. 10 అడుగులకు కుదించి ఫౌంటెన్ నిర్మించారు. మూడో ఫొటో చూడండి.. శనివారం రాత్రి పూర్తిగా నిర్మించిన ఫౌంటెన్‌ను పూర్తిగా కూల్చేసి, యుద్ధ ప్రాతిపదికన చదును చేసేశారు. ప్రజాధనాన్ని ఏ స్థాయిలో దుర్వినియోగం చేస్తున్నారో చెప్పడానికి ఈ ఫొటోలే నిలువెత్తు సాక్ష్యాలు.







పాత బస్టాండ్ నుంచి అరసవల్లి వరకు సెంట్రల్ లైటింగ్ కోసం నిర్మించిన సిమెంట్ దిమ్మలివి. సాధారణంగా ఏ కట్టడమైనా నిర్మించిన 14రోజుల వరకు వాటరింగ్ చేసి, పూర్తిగా ఆరిన తర్వాతే ఎలాంటివైనా అమర్చాలి. కానీ వారం రోజుల వ్యవధిలోనే ఈ దిమ్మలపై సెంట్రల్ లైటింగ్ పోల్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీని నాణ్యత కాలమే చెప్పాలి.



డే అండ్ నైట్ జంక్షన్ నుంచి సెవెన్ రోడ్డు జంక్షన్ వరకు ఉండే సెంట్రల్ లైటింగ్ పోల్స్‌ను కూల్చేశారు. అవన్నీ స్క్రాప్‌గా పక్కను పెట్టేశారు. ఇప్పుడా స్థానంలో పాలకొండ రోడ్డు విస్తీర్ణం చూడకుండా పాత సెంట్రల్ డివైడర్‌ను కొంత పొడుగు చేసి, వాటిపై కొత్తగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం రూ. 70లక్షల వరకు వెచ్చిస్తున్నారు. ఇదంతా కార్పొరేషన్‌కు అదనపు భారమే.



జనం సొమ్మే కదా..

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం :

- రథ సప్తమి పేరుతో ఇష్టానుసారం పనులు
- తొందర పాటుతో నాణ్యతకు తిలోదకాలు
- నాసిరకం నిర్మాణాలతో భవిష్యత్‌లో ప్రమాదం
- రాష్ట్ర పండగగా ప్రకటించినా పైసా విదల్చని సర్కారు

రథ సప్తమి వేడుకల పేరుతో సర్కారు అనాలోచిత పనులు చేస్తోంది. జనం డబ్బును ఇష్టానుసారం ఖర్చు పెడుతూ దుబారా చేస్తోంది. ఇంజినీరింగ్, మున్సిపల్, ఆర్‌అండ్‌బీ, పోలీసు అధికారుల సమన్వయ లోపంతో పనులు నాసిరకంగా జరగడమే కాదు.. కట్టడం మళ్లీ కూల్చడం మళ్లీ కట్టడం వంటి వింత పనులు కూడా జరుగుతున్నాయి. రథసప్తమి వేడుకల పేరుతో తెలుగు తమ్ముళ్లకు అయాచితంగా కాంట్రాక్ట్ పనులు అప్పగించి, లబ్ధి చేకూరే విధంగా చేస్తున్నారే తప్ప నాలుగు కాలాలు ఉండే పనుల్లా కనిపించడం లేదు.

రూపాయి ఇవ్వలేదు..

రథసప్తమి పండగను రాష్ట్ర పండగగా గుర్తించినట్టు జీఓ విడుదల చేసిన చంద్రబాబు ప్రభుత్వం ఒక్క రూపాయైనా సాయం చేయలేదు. దీంతో మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న జనరల్ ఫండ్స్‌ను రథసప్తమి వేడుకల కోసం, తొందర పాటు పనుల కోసం రూ.4కోట్లు వెచ్చిస్తున్నారు. అక్కడితో ఆగకుండా శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా)కు చెందిన రూ. 40లక్షలను బ్యూటిఫికేషన్ కోసమని ఖర్చు చేస్తున్నారు.



డై అండ్ నైట్ నుంచి ఏడురోడ్ల జంక్షన్‌కు వెళ్లేదారిలో..

రంగుల పూత..

నగరంలో ఉన్న ప్రధాన కూడళ్ల గోడలకు, ప్రభుత్వ కార్యాలయాల గోడలకు, విద్యా సంస్థల ప్రహరీలకు వైఎస్ జగన్ ప్రభుత్వం హయాంలో వివిధ ఆకృతులతో రంగులు వేశారు. ఇప్పుడు అవన్నీ బాగానే ఉన్నాయి. కానీ, కూటమి ప్రభుత్వం వచ్చాక అప్పటికే ఉన్న రంగులను చెరిపేసి, రూ. కోటికి పైగా వ్యయంతో మళ్లీ రంగులు వేసే కార్యక్రమం తలపెట్టింది. తమ పార్టీ నాయకులకు కాంట్రాక్ట్‌ల కింద పంచి పెట్టడానికి తప్ప ఉపయోగమేమీ లేదు. అలాగని, ఆ రంగులు వేసే కార్యక్రమమైనా సక్రమంగా చేశారా అంటే అదీ లేదు. అక్కడక్కడ చేసి వదిలేశారు. నగరంలో ఉన్న ప్రధాన మార్గాల్లో ఉన్న డివైడర్‌లకు గతంలో తెలుపు, నలుగు రంగుతో ఉండగా, ఇప్పుడవి చెరిపేసి పసుపు రంగును పూస్తున్నారు.

నాణ్యత గాలికి..

సమన్వయంతో చేయాల్సిన పనులను గొప్ప కోసం పోయి అసలకే ముప్పు తెచ్చేలా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు జరుగుతున్న నాసిరకం, తొందర పాటు పనులు కారణంగా భవిష్యత్‌లో నగర ప్రజలకు ఎటువంటి ప్రమాదం పొంచి ఉంటుందో చెప్పలేని పరిస్థితి నెలకుంది. కనీసం వాటరింగ్ చేయడానికి 14రోజులు తీసుకోకుండా చేపడుతున్న నిర్మాణాలు ముఖ్యంగా సెంట్రల్ లైటింగ్ దిమ్మలతో ఏమవుతుందో తెలియని దుస్థితి ఉంది.

ప్రతిభకు ప్రశంసలు



పి.కిరణ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ | బి.సుధాకరరావు, డ్వామా పీడీ | బి.భారతీసౌజన్య, డీపీఓ | డాక్టర్ కల్యాణ్‌బాబు, డీసీహెచ్‌ఎస్ | కె.జాన్‌సుధాకర్, ఎస్‌ఈ | ఆర్.విజయ్‌కుమార్, ఏడీ సర్వే | ఎన్.కృష్ణమూర్తి, ఎస్‌ఈ | వి.సన్యాసిరావు, జిల్లా జైలర్ | కె.కవిత, ఏడీ | ఎం.అప్పారావు, ఎఫ్‌ఎస్‌ఓ | బి.పద్మావతి, ఎస్‌డీసీ | జి.ఎ.సూర్య నారాయణ, ఏడీ | బి.రాజేశ్వరరావు, సూపరింటెండెంట్ | కె.ప్రవల్లికప్రియ, కెఆర్‌ఆర్‌సీ తహసీల్దార్ | కె.సూర్యరాజ శేఖర్, ఎస్‌ఏ | కె.ప్రవీణ్‌కుమార్, డీఏ | జి.ధర్మారావు, పీజీఆర్‌ఎస్ సెల్

అవార్డు అందుకుంటున్న డీఆర్‌ఓ ఎం.వెంకటేశ్వరరావు

జి.రమణ, దఫేదార్ | కె.వెంకటరావు, డ్రైవర్ | ఎస్.బాలకృష్ణ, జేసీ పీఎస్ | ఎం.సుధీర్, జేసీ సీసీ | జి.గోవిందరాజులు, దఫేదార్ | బి.నీలకంఠం, డ్రైవర్ | వై.నాగరాజు, వీఆర్‌ఓ | కె.కృష్ణచైతన్య, సీసీ డీఆర్‌ఓ | జి.గోపాల్, దఫేదార్ | పి.ఇంద్రశేఖర్, ఈడీఎం | కాషార్‌ఖాన్, ఈఏ | కె.సాయి ప్రత్యూష, ఆర్డీఓ | ఎం.సురేష్‌కుమార్, తహసీల్దార్ | ఆర్.వెంకటేష్, డీటీ | ఎస్.రాంబాబు, డీటీ | కె.నిరోషా, జేఏ | గుప్తా, ఈడీఎం | జి.పార్వతి, వీఆర్‌ఓ | ఈ.ఈశ్వరరావు, జేఏ | శాంతిశ్రీ, పీడీ

నర్సింగ్ సాహో, డ్రైవర్ | ఎం.శ్రీలక్ష్మి, వీఆర్‌ఓ | ఎస్.సన్యాసిరావు, సీఓ | ఎం.బాలరాజు, వీఆర్‌ఓ | వి.రమేష్, వీఆర్‌ఏ | జి.వెంకటేష్, ఆర్డీఓ ఆఫీస్ | టి.కళ్యాణ్‌చక్రవర్తి, తహసీల్దార్ | డి.సంతోష్ కుమార్, డీటీ | కె.రామలింగేశ్వరరెడ్డి, జేఏ | టి.మనోహర్, వీఆర్‌ఓ | ఈ.నరేష్ కుమార్, సీఓ | ఎల్.సింహాచలం, ఓఎస్ | ఎం.కృష్ణమూర్తి, ఆర్డీఓ ఆఫీస్ | ఎస్.కిరణ్‌కుమార్, తహసీల్దార్ | కె.బాలకృష్ణ, డీటీ | వి.శోభారాణి, జేఏ | పి.రామారావు, వీఆర్‌ఏ | పి.సోమేశ్వర రావు, వీఆర్‌ఓ | వి.బాలకృష్ణ, వీఆర్‌ఓ | ఎల్.స్వాములు, ఓఎస్

లక్ష్మీజిన్నా, ఓఎస్ | ఆర్.గోవిందరావు, సీఓ | సీహెచ్ గోపీనాథ్, పోలీస్ ఏఓ | ఎం.అవతారం, సీఐ | ఎస్.రవి కుమార్, పీసీ | కిరణ్‌కుమార్‌సింగ్, హెచ్‌సీ | కె.శ్రీనివాసరావు, పీసీ | ఎన్.రాధాకృష్ణ, పీసీ | ఎస్.లోకేష్, పీసీ | ఈ.అప్పన్న, హెచ్‌సీ | ఎ.జగన్మోహన్, పీసీ | టి.రామారావు, హెచ్‌సీ | పి.భరత్‌కుమార్, ఎస్సై | టి.తులసమ్మ, డబ్ల్యూహెచ్‌సీ | యు.నరేష్‌కుమార్, పీసీ | సిహెచ్.హరీష్ కుమార్, పీసీ | ఎస్.ప్రసాద్, పీసీ | జి.షణ్ముఖరావు, పీసీ | వై.వి.రమణ, హెచ్‌సీ | కె.రామారావు, పీసీ

ఎస్.భాస్కరరావు, హెచ్‌సీ | కె.సింహాచలం, హెచ్‌సీ | డి.రమణమూర్తి, హెచ్‌సీ | పి.మాధవరావు, హెచ్‌సీ | ఎ.వెంకటరమణ, హెచ్‌సీ | ఎల్.రాజ్యలక్ష్మి, డబ్ల్యూహెచ్‌జీ | ఎ.పైడిరాజు, హెచ్‌జీ | జి.కృష్ణ, ఓఎస్ | తేజేశ్వరరావు, స్కిల్ హబ్ | కె.దామోదరరావు, ఏఆర్ | ఈ.రూపేష్‌కుమార్, ఎస్ఐ | కె.మాధవరావు, మండల ఇన్‌చార్జి | ఈ.రమణమూర్తి, డబ్ల్యూఐ | మధురమీనాక్షి, సోషల్‌వర్కర్ | వై.లావణ్య, ఏసీడీపీ | బి.లక్ష్మీప్రసన్న, డీపీడీఎం | కె.భానుప్రతాప్, మేనేజర్ | వి.వెంకటేశ్వరరావు, జేఏ | ఎస్.సత్యసూర్యకుమారి, వైద్యమిత్ర | డి.వి.రమణ, సూపరింటెండెంట్

ఎల్.ఉదయలక్ష్మి, డీఈఓ | ఎం.విజయలక్ష్మి, ఎస్ఏ | ఎం.మీనాక్షి, జేఏ | ఎస్.ఆనందరావు, హెచ్‌డబ్ల్యూఓ | సీహెచ్.రంగమణి, జేఏ | ఆర్.ఏ.నారాయణ, డ్రైవర్ | బి.కృష్ణకుమార్, మెకానిక్ | పి.వి.కె రాజు, కండక్టర్ | టి.రమణమ్మ, ఓఎస్ | బి.కూర్మయ్య, డీపీఓ | అడ్డాల సుగుణవతి, జేఏ | నిర్మల అంజలి, సీనియర్ స్టూడెంట్ | కె.ప్రదీప్‌కుమార్, జేఏ | సీహెచ్.శ్రీకుమార్, డీఏ | జి.రాజేంద్రప్రసాద్, ఎంఈఓ | జి.శేఖరరావు, ఎస్ఏ | వై.శివకుమార్, జేఏ | కె.చిన్నసూరి, ఎంఎంఐఎస్ | బి.సుదర్శన, హెచ్ఓ | ఎస్.స్వాగత్ కుమార్, వీహెచ్ఏ

డి.మధుకేశ్వరరావు, ఓఎస్ | జి.రాజారావు, ఏపీఎం | టి.సుధామాధవి, ఏఏ | కె.వెంకటరమణ, ఏఏ | పి.లక్ష్మణరావు, ఐఎం | ఎమ్.ప్రహ్లాద భట్లు, (ఓడీసీ) | ఈ.గణేష్, ఎస్‌డీసీ | డి.దివ్య, డీఆర్‌పీ | ఈ.రాధాకృష్ణ, ఈఓ | ఎస్.ఎల్.నాయుడు, ఏఈఈ | పి.నీరజ, ఏఈఈ | వి.సౌమ్య, సీనియర్ అసిస్టెంట్ | బి.శంకర్‌రెడ్డి, వార్డర్ | బి.మాధవరావు, వార్డర్ | జి.వి రమణ, ఇన్‌స్పెక్టర్ | బి.వి.ఎం ప్రసాదరావు, ఆప్తమాలిక్ అధికారి | జి.వి రవికుమార్, ఎంపీడీఓ | వి.నీరజ, ఎంపీడీఓ | పి.సూర్యనారాయణ, ఎంపీడీఓ

ఎ.అనితకుమారి, ఎస్ఏ | ఆర్.దినేష్, టైపిస్ట్ | పి.నరేంద్ర, ఏఈ | జి.నర్సింగరావు, సీఎంఎస్ | ఎస్.పిచ్చేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ | ఈ.రాజేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ | ఎం.వెంకటప్పారావు, పీసీ | బి.రామకృష్ణారావు, పీసీ | మెట్ట ప్రియాంక, ఎన్‌వైవీ | కె.వి.శ్రీనివాసరావు, టీఓ | డి.లోకేశ్వరరావు, ఏఈఈ | సీహెచ్.వెంకట రావు, ఎంపీఓ | డి.అజిత్‌కుమార్, వీపీఏ | కె.ఉషారాణి, వీపీఏ | ఎస్.శివకుమార్, వీపీఏ | టి.శ్రావణి, వీపీఏ | వి.వెంకటరావు, టైపిస్ట్ | ఎం.వి రమణ, జేఈ | గోవిందరాజులు, జేఏఓ | మహేష్‌శెట్టి, జేఏ

డి.రమణ, ఈఏ | ఆర్.ఏ.సి శేఖర్, ఎస్ఏ | కె.ఉమాపతి, లైన్‌మేన్ | ఆర్.రాజ్‌కిరణ్, వీఏఎస్ | టి.అయ్యప్ప, ఏహెచ్ఏ | ఎస్.కామేశ్వరి, జేఏ | జి.కృష్ణంరాజు, డ్రైవర్ | ఎం.శాంతికుమారి, పీఎస్ | ఎం.నీలవేణి, టైపిస్ట్ | పి.దేవేంద్రరెడ్డి, మెడికల్ ఆఫీసర్ | ఎన్.గౌతమి, జేఏ | కె.సంతోష్‌కుమార్, ఓఎస్ | కె.మణినాగేశ్వరరావు, డీఈఓ | బి.లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ | జి.సత్యంనాయుడు, డీఈఈ | ఎల్.అప్పన్న, ఏఈ | ఎం.నీలభాను బాబు, ఏఎల్ఓ | సీహెచ్.ఎలీషా, జేఏ | కె.రామచంద్రభిషోయ్, వాచ్‌మెన్ | జి.కన్నబాబు, డీపీఓ

వై.శ్రీనివాసరావు, ఎంవీఐ | కె.మన్మధరావు, జేఏ | ఐ.అప్పన్న, కోచ్ | ఎం.వాసుదేవ రావు, గ్రౌండ్‌మెన్ | కె.వి సుబ్రహ్మణ్యం, జేఏ | పి.సుధీర్‌కుమార్, ఎంహెచ్ఓ | దళమంతుల కుమార్, పీహెచ్‌డబ్ల్యూ | పి.సూర్యకళ, పీహెచ్‌డబ్ల్యూ | ఎల్.చంద్ర శేఖర్, ఫిట్టర్ | కె.ఈశ్వరరావు, ఎలక్ట్రీషియన్ | వి.పద్మ, వైస్ ప్రిన్సిపాల్ | జి.వి.సూర్యప్రసన్న, అటెండర్ | కిషోర్‌కుమార్, రిమ్స్ ఎలక్ట్రీషియన్ | బి.శిమ్మన్న, డీఈఈ | ఎం.సూర్యనారాయణ, హెచ్ఎం | ఎ.శ్రీధరపాత్రో, హెచ్‌ఎం | బి.వి.లలిత, హెచ్‌ఎం | బి.చిన్నరామయ్య, బీఎం | వి.సూర్యనారాయణ, బీఎం | ఎస్.ఉమాశంకర్, మేనేజర్

ఎస్.సత్యనారాయణ, డీటీ | బి.హేమసుందరరావు, డీటీ | ఐ.వి.కె రాజు, డ్రైవర్ | ఎల్.రమణ, ఫైర్‌మెన్ | డి.రవి, వార్డర్ | డి.మల్లేశ్వరి, కుక్ | ఎం.సింహాచలం, సెక్యూరిటీ | బి.కామరాజు, డీఏసీ | ఎం.వి.సాయిమ నిదీప్, జేఏ | వై.సత్యనారాయణ, ఏడీ | ఎం.బి రామకృష్ణ, డీపీఏ | పి.అయ్యప్ప, వీఎఫ్ఏ | డి.రవికుమార్, జేఏఓ | వై.కె శ్రీనివాసరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ | ఎల్.నాగభూషణ రావు, ఏపీపీ | ఎస్.ఉమామహేశ్వరరావు, ఏడీ | ఐ.రాము, డీఆర్‌ఓ | పి.శరత్‌జ్యోత్స్న, అసిస్టెంట్ ప్రొఫెసర్ | రమాదేవి, స్టాఫ్‌నర్స్

ఎస్.రుక్మిణీరాణి, ఎల్‌టీ | ఆర్.సురేష్‌కుమార్, కంట్రోలర్ ఆఫ్ టెక్నీషియన్ | శ్రీనివాసప్రసాద్, సెక్యూరిటీ | ఈ.ప్రసాదరావు, ఇన్‌స్పెక్టర్ | పి.వెంకటరావు, డబ్ల్యూఎస్ | కె.గోపాలరావు, హెచ్‌సీ | కె.రమణ, ఎఫ్ఏ | జి.నారాయణ, సీఓ | బి.కిరణ్‌కుమార్, ఎస్ఏ | ఎస్.ఎం.పేట రమేష్, ఓఎస్ | కె.లోకేశ్వరరావు, ఏపీడీ | వై.ఎ.ఎస్. మనోజ్ఞ, ఏఈఈ | కె.శ్రీరామమూర్తి, ఎస్ఏ | ఎం.వెంకటేశ్వరరావు, డీఈఓ | ఎం.జనార్దనరావు, ఈఐ | టి.శివాజీ, వీఏస్ | బి.శశిభూషణరావు, డీఏస్ఓ | ఎస్.సుధాకర్, డీఈఈ | కె.పాపారావు, ఓఎస్ | పి.జగన్మోహనరావు, రెడ్‌క్రాస్ వైస్

ఎస్.జోగినాయుడు, ఆల్‌ఇండియా రేడియో | డాక్టర్ పరిమళ, మెడికల్ ఆఫీసర్ | పి.ఇందుమతి, ఎంఎల్‌హెచ్‌పీ | డి.సంతోష్‌కుమారి, ఏఎంఎం | ఎం.సురేష్‌కుమార్, ఏజీ | టి.రాజాలరవిందసింగ్, ఫేస్‌బుక్ ఇన్ఫ్లుయెన్సర్ | ఎస్.కుమారస్వామి, ఏపీసీఓఎస్‌టీ | జెంట్ల మోషీ, ఏపీసీఓఎస్‌టీ | దొక్కర యుగంధర్, విద్యార్థి | షణ్ముఖరావు, పీఎస్ | వి.మీనాకుమారి, జేఏ | యు.అప్పలనాయుడు, పైలెట్ | బి.రామారావు, పైలట్ | పట్టుపరిశ్రమ అధికారులు | ఉద్యానవన అధికారులు | పి.జాన్‌ప్రసన్నకుమార్, డబ్ల్యూఏఎస్ | కె.వి.ప్రసాద్, పీఎస్ | ఎస్.కుమార్‌రాజా, ఏజేఏ | ఎల్.ఎస్.జి.రవితేజ, డబ్ల్యూఏ | ఎం.డి.తన్వీర్, ఈఏ



కిరణ్‌సింగ్, డబ్ల్యూఆర్‌ఎస్ | ఏ.కిరణ్‌కుమార్, డబ్ల్యూఏ

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు మరింత ప్రోత్సాహాన్నిస్తాయని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బందికి ఆదివారం శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ఆవరణలో పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం (పీఎన్ కాలనీ)/శ్రీకాకుళం పాతబస్టాండ్



కలెక్టర్‌తో సచివాలయ ఉద్యోగులు

ఫేక్ జాయినింగ్ ఆర్డర్‌పై
విచారణ రేపు

అరసవల్లి: జిల్లా వైద్యారోగ్య శాఖలో ఉద్యోగమిప్పిస్తామంటూ ఫేక్ జాయినింగ్ ఆర్డర్‌తో మోసపోయిన ఎస్.ధనలక్ష్మి అనే బాధితురాలి ఫిర్యాదుపై ఎట్టకేలకు వైద్యశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. బాధితురాలి సమక్షంలో ఈ నెల 28న విచారణ చేసేందుకు విచారణాధికారిగా విశాఖపట్నం డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ఏడాది సెప్టెంబర్‌లో వెలుగుచూసిన ఈ మోసంలో బాధితురాలు ఏకంగా ఆత్మహత్యాయత్నం చేసుకోవడం సంచలనం రేకెత్తించింది. ఉద్యోగమిప్పిస్తామంటూ ఇదే శాఖకు చెందిన కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ జి.వి.నరసింహం, సూపరింటెండెంట్ భాస్కర్‌కుమార్‌లు రూ.3 లక్షల వరకు వసూళ్లు చేసినట్లుగా ఫిర్యాదులో ఆమె పేర్కొన్న సంగతి తెలిసిందే. కాగా, బాధితురాలి ఫిర్యాదు ప్రకారం నరసింహం, భాస్కర్‌కుమార్‌లే తన నుంచి డబ్బులు తీసుకున్నట్లుగా పేర్కొంటే.. వీరితో పాటు ఈ వ్యవహారంలో సంబంధమే లేని ఏఓ బాబూరావు, ఉద్యోగులు టి.సోమేశ్వరరావు, కె.వి.నారాయణరావు, రామచంద్రరావు, పురుషోత్తం తదితర మరో ఐదుగురు ఉద్యోగులు కూడా విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు జారీ కావడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విచారణను నీరుగార్చేలా వ్యవహారం నడిపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కూర్మనాథుని సన్నిధిలో ప్రముఖులు

గార: ఆదికూర్మ క్షేత్రం శ్రీకూర్మనాథున్ని ఆదివారం గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ ఆర్.పి.మీనా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అర్చకులు చామర్తి మురళీకృష్ణమాచార్యులు క్షేత్ర మహత్యాన్ని వివరించారు. ఇన్‌చార్జి ఈవో జి.గురునాథరావు స్వామి చిత్రపటాన్ని అందజేశారు. అదే విధంగా, జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి ఎస్.ఎం.ఫణికుమార్ కుటుంబసభ్యులతో కలిసి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించారు.



గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీపీ ఆర్.పి.మీనాకు చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో

జీడి పరిశ్రమ కార్మికుడు అనుమానాస్పద మృతి

కాశీబుగ్గ: మున్సిపాలిటీ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఓ జీడి పరిశ్రమలో పనిచేస్తున్న యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన సంచలనంగా మారింది. 2వ వార్డు కోసంగిపురం గ్రామ సమీపంలో శనివారం రాత్రి గుర్తు తెలియని యువకుడు చనిపోయినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. కాశీబుగ్గ పోలీసులు కోసంగిపురం గ్రామం జగనన్న కాలనీల మధ్యలో ఉన్న పంటపొలంలో పడి ఉన్న మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని కాశీబుగ్గ 12వ వార్డు హరిజనవీధికి చెందిన కామిటి నగేష్ (24)గా గుర్తించారు. తన తల్లి లీలమ్మతో కలిసి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఓ జీడి పరిశ్రమలో పని చేస్తూ పరిశ్రమలో ఓ చిన్నగదిలో జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం పక్క జీడి పరిశ్రమకు చెందిన ఓ వ్యక్తి పని ఇస్తాను రమ్మని చెప్పడంతో ఆయనతో కలిసి వెళ్లి శనివారం రాత్రికి మృతదేహంగా మారడంతో ఒంటరిగా ఉన్న తల్లి తల్లడిల్లిపోయింది. ఇదే విషయం పోలీసులకు తెలియడంతో కేసు నమోదు చేసి యువకుడిని పనికి తీసుకుని వెళ్లిన వ్యక్తికి ఆదివారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్‌కు పిలిపించి విచారించారు. పోస్టుమార్టం అనంతరం మృతికిగల కారణాలు తెలియజేయనున్నట్లు సమాచారం.